


అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ గారిచే

# పరిశుద్ధ దేవాలయము—లోకమునకు ఒక వెలుగు

దేవుని యొక్క దేవాలయములలో మనము పొందుకొనునవే సంఘములో సభ్యత్వము యొక్క అతి ముఖ్యమైన మరియు గొప్పవైన దీవెనలు.

నా ప్రియ సహోదరీ సహోదరులారా, మీలో ప్రతి ఒక్కరికీ నా ప్రేమనూ మరియు శుభాకాంక్షలనూ తెలియజేయుచున్నాను. నేను ఈరోజు మీతో మాట్లాడుచుండగా మన పరలోక తండ్రి నా ఆలోచనలను నడిపించునని మరియు నా మాటలను ప్రేరేపించునని ప్రార్థించుచున్నాను.

ఈ ఉదయము మనము సహోదరి ఆల్రెడ్ మరియు బిషప్ బర్టన్ మరియు ఇతరులనుండి సంఘము యొక్క సంక్షేమ కార్యక్రమమును గూర్చి మనము వినిన చక్కని సందేశములను గూర్చి ఒకటి రెండు వ్యాఖ్యలు చేయుచూ మొదలుపెట్టగోరుచున్నాను. సూచించబడినట్లుగా ఈ సంవత్సరము ఎంతోమంది జీవితములను దీవించిన ఈ ప్రేరేపితమైన కార్యక్రమము యొక్క 75వ వార్షికోత్సవమునకు గుర్తుగానున్నది. ఈ గొప్ప ప్రయత్నమును మొదట ఆరంభించిన వారిలో ముందుచూపు మరియు కనికరము కలిగిన మనుష్యులైన కొందరిని వ్యక్తిగతముగా ఎరిగియుండుట నా సదవకాశము.

సహోదరి ఆల్రెడ్ మరియు బిషప్పు బర్టన్, ఇద్దరూ మరియూ ఇతరులూ చెప్పినట్లుగా తన వార్డు యొక్క పరిమితులలో నివసించుచున్న వారిలో అవసరతలోనున్న వారికి సహాయము చేయుటకు ఆ వార్డు యొక్క బిషప్పు బాధ్యతను కలిగియున్నాడు. సాల్ట్ లేక్ సిటీలో భర్తలను కోల్పోయిన 84 మంది సహోదరీలతో కూడిన 1080 మంది సభ్యులుగల ఒక వార్డుకు యవ్వనస్తుడైన బిషప్పుగా అధ్యక్షత వహించినప్పుడు అటువంటి సదవకాశము నాదై ఉండెను. సహాయము అవసరమైనవారు అనేకులు ఉండిరి. సంఘము యొక్క సంక్షేమ కార్యక్రమమునకు ఉపశమన సమాజము మరియు యాజకత్వ కోరముల సహాయమునకు నేను ఎంతో కృతజ్ఞుడనైయున్నాను.

యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘము యొక్క సంక్షేమ కార్యక్రమము సర్వ శక్తిగల దేవుని చేత ప్రేరేపించబడినదని నేను ప్రకటించుచున్నాను.

ఇప్పుడు నా సహోదరీ సహోదరులారా ఈ సమావేశము నేను సంఘము యొక్క అధ్యక్షునిగా బలపరచబడి నప్పటినుండీ మూడు సంవత్సరములను పురస్కరించుచున్నది. అనుమానం లేకుండా ఇవన్నీ అనేక సవాళ్ళతోనూ అలాగే లెక్కలేనన్ని దీవెనలతోనూ నింపబడి తీరిక లేని సంవత్సరములుగానుండెను. ఈ దీవెనలలో దేవాలయములను ప్రతిష్ఠించుటకు మరియు పునః ప్రతిష్ఠించుటకు నేను పొందిన అవకాశము అత్యంత ఆనందదాయకమైనది మరియు పవిత్రమైనదిగా నుండెను. నేను ఈ రోజు మీతో దేవాలములను గూర్చి మాట్లాడాలనుకొనుచున్నాను.

1902 అక్టోబరు ప్రధాన సమావేశమునందు, సంఘము యొక్క అధ్యక్షుడు జోసఫ్ ఎఫ్. స్మిత్ తన ప్రారంభ సందేశములో "ఒక దినమున మనము వివిధ భాగములలో (ప్రపంచము యొక్క) జనుల యొక్క సౌఖ్యమునకు అవి అవసరమైనచోట్ల దేవాలయములు నిర్మించుదుము" అని నిరీక్షణను వ్యక్తము చేసెను.[1]

సంఘము యొక్క ఏర్పాటు అనంతరము మొదటి 150 సంవత్సరములూ 1830 నుండీ 1980 వరకూ కర్ట్‌లాండ్, ఒహైయో మరియు నావూ ఇల్లినాయిస్ లలోని దేవాలయములతో కలిపి 21 దేవాలయములు నిర్మించబడినవి. దానిని 1980 నుండి 30 సంవత్సరములతో పోల్చితే ఈ కాలములో 115 దేవాలయములు నిర్మించబడి ప్రతిష్ఠించబడినవి. నిన్న ప్రకటించబడిన మూడు క్రొత్త దేవాలయములతో కలిపి అదనముగా 26 దేవాలయములు నిర్మాణములో లేక

ప్రారంభ దశలో ఉన్నాయి. ఈ సంఖ్య పెరుగుట కొనసాగుచుండును.

1902 లో అధ్యక్షుడు జోసఫ్ ఎఫ్. స్మిత్ నిరీక్షణ వ్యక్తము చేసిన లక్ష్యము నిజమగుచున్నది. దేవాలయమును మన సభ్యులకు వీలైనంత అందుబాటులో ఉంచాలని మా కోరిక.

ఇప్పుడు నిర్మాణములోనున్న దేవాలయములలో ఒకటి మనౌస్, బ్రెజిల్ లోనున్నది. అనేక సంవత్సరముల క్రితము, అమెజాన్ వర్షపుటడవుల యొక్క మధ్యనున్నటువంటి మనౌస్ నుండి అప్పటికి దగ్గరలోనున్న దేవాలయమైన సావో పాలో, బ్రెజిల్ దేవాలయమునకు దాదాపు 2500 మైళ్ళు (4000 కి. మీ) ప్రయాణమైన వందమందికి పైగా సభ్యులను కలిగిన ఒక సమూహమును గూర్చి నేను చదివాను. ఆ విశ్వాసులైన పరిశుద్ధులు ఆమెజాన్ నదిపై మరియు దాని ఉపనదులపై నాలుగు దినములు పడవలో ప్రయాణము చేసారు. నీటిపై ఈ ప్రయాణము ముగించిన తరువాత గతుకుల రోడ్లపైన, తినుటకు చాలా తక్కువ కలిగి, మరియు నిద్రించటానికి ఎక్కడా సౌఖ్యముగా లేకుండిన మరో మూడు రోజుల ప్రయాణముకై వారు బస్సు ఎక్కిరి. ఏడు రాత్రులు మరియు దినముల తరువాత సావో పాలో, బ్రెజిల్ దేవాలయమునకు చేరుకొన్నారు. వారికి అక్కడ నిత్యమైన స్వభావముగల విధులు నిర్వహించబడ్డాయి. తప్పకుండా వారి తిరుగు ప్రయాణము అంతే కష్టకరముగా ఉన్నది, ఏదేమైనా, వారు దేవాలయము యొక్క విధులు మరియు దీవెనలు పొందియున్నారు. వారి పర్సులు ఖాళీగానున్నప్పటికీ వారు పొందిన దీవెనల కొరకు కృతజ్ఞతతో తామే దేవాలయము యొక్క ఆత్మతో నింపబడిరి.[2] ఇప్పుడు అనేక సంవత్సరముల తరువాత మనౌస్ లోని మన సభ్యులు వారి స్వంత దేవాలయము రియో నెగ్రో నది ఒడ్డున రూపుదాల్చుకొనుచుండగా వారు చూసి ఆనందించుచున్నారు. అవి ఎక్కడ నిర్మించబడిననూ విశ్వాసులైన మన సభ్యులకు దేవాలయములు సంతోషమును తెచ్చును.

కేవలము దేవుని ఆలయములలో మాత్రమే కనుగొనబడు దీవెనలను పొందుకొనుటకు చేయబడిన త్యాగములు నా హృదయమును తాకుటలో విఫలము కావు మరియు దేవాలయములపట్ల నూతనముగా చేయబడిన కృతజ్ఞతా భావమును నాకు తెచ్చును.

తిహి మరియు తరైనా మౌ థామ్ మరియు వారి 10 మంది పిల్లల యొక్క వృత్తాంతమును మీతో పంచగోరుచున్నాను. 1960 ల మొదటిలో మిషనరీలు తహితీకి 100 మైళ్ళ (160 కి మీ) దూరములోనున్న వారి ద్వీపమునకు వచ్చినప్పుడు వారి పూర్తి కుటుంబము సంఘములో చేరినది. త్వరలోనే వారు దేవాలయములో నిత్యత్వపు కుటుంబ బంధన యొక్క దీవెనలను కోరుకొనుట ప్రారంభించిరి.

ఆ సమయములో మౌ థామ్ కుటుంబమునకు దగ్గరలోనున్న దేవాలయము నైరుతీ దిశగా 2,500 మైళ్ళ (4,000 కిమీ) దూరములో కేవలము ఖరీదైన విమాన ప్రయాణము ద్వారా మాత్రమే సాధ్యమగు హామిల్టన్ న్యూజీలాండ్ దేవాలయము. తక్కువ ఆదాయమును అందించుచుండిన చిన్న పొలము పై జీవనము సాగించుచున్న పెద్దదైన మౌ థామ్ కుటుంబము వద్ద విమాన ప్రయాణ చార్జీలకు డబ్బులేదు. వారి పసిఫిక్ ద్వీపముపై ఉద్యోగమునకు అవకాశము లేదు. కావున సహోదరుడు మౌ థామ్ మరియు అతని కుమారుడు జెరార్డ్ పశ్చిమమున 3,000 మైళ్ళు (4,800 కిమీ) దూరములోనున్న న్యూ కేలడోనియా లో నికెల్ గనులలో పనిచేయుచున్న మరియొక కుమారునితో చేరుటకు కష్టమైన నిర్ణయమును తీసుకొనిరి. యజమాని తన ఉద్యోగులకు గనుల వద్దకు వెళ్ళుటకు ప్రయాణ చార్జీలు చెల్లించెను కానీ తిరిగి ఇంటికి వెళ్ళుటకు చెల్లించకుండెను. . . .

మౌథామ్ ల యొక్క ముగ్గురు మగవారు నాలుగు సంవత్సరములు బరువైన ముడిసరుకును తవ్వుచూ తొట్టెలలోకి ఎత్తుచూ, అధిక ఉష్ణోగ్రత కలిగిన నికెల్ గనులలో శ్రమించిరి. సహోదరుడు మౌ థామ్ ఒక్కరే తన కుమారులను న్యూ కేలడోనియాలో వదలి సంవత్సరానికి ఒకసారి కొద్దిరోజులు కుటుంబమును చూచుటకు వెళ్ళెను.

నాలుగు సంవత్సరముల ఒళ్ళు హూనమగు శ్రమ తరువాత సహోదరుడు మౌథామ్ మరియు ఆయన కుమారులు కుటుంబమును న్యూజీలాండ్ దేవాలయమునకు తీసుకొని వెళ్ళుటకు సరిపడు సొమ్మును దాచిరి. ఒక్క కుమార్తె తప్ప అందరూ వెళ్ళిరి. వారు సమయము మరియు నిత్యత్వము కొరకు బంధింపబడిరి, అది వర్ణనకు అతీతమైన సంతోషకరమైన అనుభవము.

వారితో దేవాలయమునకు రాని వివాహితయైన తమ కుమార్తె తన భర్త మరియు కుమార్తెతో కలిసి దేవాలయమునకు వెళ్ళు ప్రయాణమునకు ఖర్చు చెల్లించుటకు సహోదరుడు మౌథామ్ దేవాలయమునుండి సరాసరి న్యూ కాలడోనియాకు వెళ్ళి రెండు సంవత్సరములు పనిచేసెను.

వారి చివరి సంవత్సరములలో సహోదరుడు మరియు సహోదరి మౌథామ్ దేవాలయములో పరిచర్య చేయుటకు కోరుకొనిరి. ఆ సమయమునకు పపీటీ టాహితి దేవాలయము నిర్మించబడింది మరియు ప్రతిష్టించబడింది, వారు అక్కడ రెండు మిషనులు పరిచర్య చేసిరి.[3]

నా సహోదరీ సహోదరులారా, దేవాలయములు రాయి మరియు సిమ్మెంటు కంటే చాలా అధికమైనవి. అవి విశ్వాసము మరియు ఉపవాసములతో నిండినవి. అవి శ్రమలు మరియు సాక్ష్యములతో నిర్మించబడినవి. అవి త్యాగము మరియు సేవలతో పవిత్రపరచబడియున్నవి.

ఈ యుగమునందు మొదటి దేవాలయము కిర్ట్‌లాండ్ ఒహైయో నందు నిర్మించబడింది. ఆ కాలములోని పరిశుద్ధులు పేదవారిగానున్నారు, అయినప్పటికీ ఒక దేవాలయము నిర్మించబడవలెనని ప్రభువు ఆజ్ఞాపించారు కావున వారు నిర్మించారు. ఆ అనుభవము గురించి ఎల్డర్ హెబర్ సి. కింబల్ ఇలా వ్రాసారు "దానిని సాధించుటకు మేము అనుభవించిన పేదరికము, శ్రమ, నిరాశల యొక్క దృశ్యములు ప్రభువునకే తెలుసు."[4] మరియు ఆ తరువాత అంతయూ శ్రమతో సాధింపబడిన తరువాత జనులు ఒహైయో ను మరియు తమ ప్రియమైన దేవాలయమును వదిలిపెట్టునట్లు బలవంతముగా వెళ్ళగొట్టబడిరి. ఫలితముగా వారికి ఇల్లినాయిస్ రాష్ట్రములో మిస్సిసిప్పి నది ఒడ్డున తాత్కాలికముగా తమ కొరకు అశ్రయమును కనుగొనిరి. వారు స్థిరపడిన ప్రాంతమునకు వారు నావూ అని పేరు పెట్టిరి. వారి స్థిరమైన విశ్వాసముతో మరలా వారి సమస్తమునూ ఇచ్చుటకు అంగీకారముతోనుండి వారు దేవునికి మరొక దేవాలయమును నిర్మించిరి. నావూ దేవాలయము నిర్మాణము అయిన వెంటనే వారు ఒక ఎడారిలో ఆశ్రయము పొందునట్లు తమ గృహములనుండి మరలా వెళ్ళగొట్టబడిరి.

వారు సాల్ట్ లేక్ దేవాలయము నిర్మించుటకు 40 సంవత్సరములు కృషిచేయగా మరలా వారి శ్రమ మరియు త్యాగము మొదలైనది. అది ఇప్పుడు ఇక్కడ సమావేశ కేంద్రములో ఉన్న మన నుండి కేవలము ఒక వీధి దూరములో దక్షిణవైపున రాజసత్వముతో నిలచియున్నది.

దేవాలయము యొక్క నిర్మాణముతో మరియు దేవాలయమునకు హాజరగుటతో ఎల్లప్పుడూ కొంత స్థాయిలో త్యాగము జతచేయబడియున్నది. వారి కొరకు మరియు వారి కుటుంబముల కొరకు దేవుని ఆలయములలో కనుగొనగల దీవెనలను పొందుకొనుటకు గానూ శ్రమలూ ఇబ్బందులూ పడినవారు అసంఖ్యాకముగానున్నారు.

దేవాలయము యొక్క దీవెనలను పొందుకొనుటకు ఎంతో ఇచ్చుటకు ఎందుకు చాలా మంది సమ్మతిని కలిగియున్నారు? దేవాలయమునుండి వచ్చు నిత్యమైన దీవెనలను అర్థము చేసుకొనువారు ఏ త్యాగమూ, ఏ ఖర్చూ ఏ శ్రమా అంత గొప్పది కాదని వారు ఎరుగుదురు. ఎప్పుడూ ప్రయాణము చేయలేనన్ని అధికమైన మైళ్ళు, అధిగమించలేనటువంటి అధికమైన ఇబ్బందులూ భరించలేనన్ని అధికమైన అసౌకర్యములూ ఉండవు. దేవాలయములో గైకొనబడు రక్షణను ఇచ్చు విధులు మనము ఒక దినమున నిత్యమైన కుటుంబ అనుబంధముతో పరలోక తండ్రి యొద్దకు తిరిగి వెళ్ళుటకు అనుమతించునని , మరియు పరలోకమునుండి దీవెనలతో మరియు శక్తితో దీవించబడుటకు ప్రతీ త్యాగమూ మరియు ప్రతీ ప్రయత్నమూ తగిన మూల్యమేనని వారు అర్థము చేసుకొనియున్నారు.

నేడు మనలో చాలామంది దేవాలయమునకు హాజరగుటకు గొప్పశ్రమలను అనుభవించనవసరములేదు. సంఘము యొక్క 85 శాతము సభ్యులు దేవాలయమునుండి 200 మైళ్ళు (320 కి.మీ.) దూరము లోపలే నివసిస్తున్నారు. మనలో అధికశాతము మందికి ఆ దూరము మరింత తక్కువ.

మీరు మీకొరకు దేవాలయమునకు వెళ్ళియుండిన యెడల మరియు దేవాలయమునకు దగ్గరలో ఉన్నట్లయితే, మీ త్యాగము ఏమైయుండవలెనంటే మీ తీరికలేని జీవితములనుండి దేవాలయమునకు క్రమముగా హాజరగుటకు సమయమును కేటాయించుము. తెరకు అవతల ఎదురు చూచుచున్నవారికొరకు వారి బదులుగా మన దేవాలయములలో చేయుటకు చాలా పని ఉన్నది. మనము వారి కొరకు పనిచేసినప్పుడు వారు వారి కొరకు చేసుకొనలేని దానిని నెరవేర్చామని మనము తెలుసుకొందుము. అధ్యక్షుడు జోసఫ్ ఎఫ్. స్మిత్ ఒక గొప్ప ప్రకటనలో ఇలా చెప్పారు "వారికి బదులుగా మన ప్రయత్నములు వారి దాస్యము యొక్క సంకెళ్ళు వారి నుండి విడిపోవునట్లు చేయును. వారిపైన వెలుగు ప్రసరించునట్లు, ఇక్కడ వారి పిల్లలు వారి కొరకు చేసిన పనిని గూర్చి ఆత్మ లోకములో వినునట్లు వారిని చుట్టు ముట్టిన చీకటి తొలగిపోవును, మరియు మీ బాధ్యతల యొక్క నిర్వహణలో మీతో కలిసి వారు పరమానందభరితులగుదురు."[5] నా సహోదరీ సహోదరులారా, చేయుటకు పని మనదైయున్నది.

నా స్వంత కుటుంబములో, మాకు జరిగిన పరిశుద్ధమైన గుర్తుంచుకోబడు అనుభవములలో కొన్ని మరణించిన మా పూర్వీకుల కొరకు బంధన విధులు దేవాలయములో జరిగించుటకు మా కుటుంబము కూడుకొనినప్పుడు సంభవించినవి.

మీరు దేవాలయమునకు వెళ్ళియుండని యెడల లేక వెళ్ళియుండి ఒక సిఫార్సును కలిగియుండుటకు అర్హులుగా లేకున్న, మీకు దేవాలయమునకు వెళ్ళుటకు యోగ్యులుగా అగుటకంటే ముఖ్యమైన లక్ష్యము ఇంకొకటి లేదు. మీ త్యాగము మీ జీవితమును ఒక సిఫార్సును పొందుటకు అవసరమైనదానితో పాటింపును తీసుకువచ్చునేమో. బహుశా మిమ్ములను అనర్హులుగా చేయుచున్న దీర్ఘ కాలముగానున్న అలవాట్లు విడిచిపెట్టడం వంటివి. మీ దశమభాగము చెల్లించుటకు విశ్వాసము మరియు క్రమశిక్షణ కలిగియుండుట కావచ్చు. అది ఏమైయున్నప్పటికీ దేవుని ఆలయములో ప్రవేశించుటకు అర్హులు కండి. ఒక

దేవాలయపు సిఫార్సును పొంది, దానిని అమూల్యమైన ఆస్తిగా దాచుకోండి, ఏలయనగా అది అలాంటిదే.

మీరు ప్రభువు యొక్క గృహములో ప్రవేశించి అక్కడ మీకొరకు ఎదురు చూచుచున్న దీవెలన్నింటినీ పొందువరకు సంఘము మీకివ్వగలిగినవాటన్నింటినీ మీరు పొందలేదు. సంఘములో సభ్యత్వము యొక్క దీవెనలలో అతి ముఖ్యమైనవి మరియు అత్యుత్తమమైనవి మనము దేవుని ఆలయములలో పొందే దీవెనలే.

ఇప్పుడు, కౌమారములోనున్న నా యవ్వన స్నేహితులారా, మీ దృష్టిలో ఎప్పుడూ దేవాలయమును కలిగియుండండి. దాని ద్వారములలోనికి ప్రవేశించుటనుండి మరియు అక్కడి పవిత్రమైన మరియు నిత్యమైన దీవెనలకు మిమ్మును దూరముగా ఉంచు ఏ పనినీ చేయకండి. స్కూలు ప్రారంభం కాకముందే అటువంటి బాప్తీస్మములలో పాల్గొనునట్లు తెల్లవారుజామునే లేచి దేవాలయమునకు వెళ్ళి మరణించినవారి కొరకు క్రమం తప్పకుండా బాప్తీస్మములు చేయుచున్న వారిని నేను అభినందిస్తున్నాను. ఒక రోజును ప్రారంభించుటకు అంతకంటే ఉత్తమమైన విధమును నేను చెప్పలేను.

చిన్న పిల్లలకు తల్లిదండ్రులుగానున్న మీతో, అధ్యక్షులు స్పెన్సర్ డబ్ల్యు. కింబల్ నుండి వచ్చిన విజ్ఞతగల సలహాను పంచగోరుచున్నాను. "తల్లిదండ్రులు వారి ఇంటిలో ప్రతీ పడక గదిలోనూ చిన్న (వాళ్ళు) గా ఉన్న సమయమునుండీ రోజూ వారు (పిల్లలు) చూచునట్లుగా ఒక దేవాలయము యొక్క చిత్రపటమును ఉంచినట్లయిన అది చాలా మంచి విషయమగును. . . అది వారి జీవితములో ఒక భాగముగా అగును. వారు (ఆ) చాలా ముఖ్యమైన నిర్ణయము తీసుకొను వయస్సుకు వచ్చినప్పుడు (దేవాలయమునకు వెళ్ళుటను గూర్చి), అదిఅప్పటికే చేయబడియుండును."[6]

ప్రాథమిక పిల్లలు ఇలా పాడతారు:

*దేవాలయమును చూడటం నాకు*
*ఇష్టం.*
*నేను ఒక రోజు లోపలికెళ్తాను.*
*నా తండ్రితో నేను నిబంధన చేస్తాను;*
*నేను విధేయుడగుటకు వాగ్దానము*
*చేస్తున్నాను.*[7]

దేవాలయముల యొక్క ప్రాముఖ్యతను మీ పిల్లలకు బోధించమని నేను మిమ్మల్ని అర్థిస్తున్నాను.

ప్రపంచము జీవించుటకు సవాళ్ళతోకూడినదై మరియు కష్టతరమైన చోటుగా నుండవచ్చు. మనము తరచుగా మనలను క్రిందికి లాగు వాటిచే చుట్టుముట్టబడియున్నాము. నీవు మరియు నేను దేవుని పరిశుద్ధ గృహములకు వెళ్ళినప్పుడు, లోపల మనము చేయు నిబంధనలను గుర్తుంచుకొనినప్పుడు ప్రతీ శోధననూ అధిగమించుటకు మరియు ప్రతి శ్రమనూ భరించుటకు మనము మరింత శక్తిని కలిగియుందుము. ఈ పవిత్ర ఆశ్రయములో మనము సమాధానము కనుగొంటాము; మనము కొత్తవారిగా చేయబడుదుము మరియు బలపరచబడతాము.

ఇప్పుడు, నా సహోదరీ సహోదరులారా, నేను ముగించే ముందు మరియొక దేవాలయమును గూర్చి ప్రస్తావించాలనుకొంటున్నాను. సమీప భవిష్యత్తులో ప్రపంచమంతటా క్రొత్త దేవాలయములు నిర్మించబడుచుండగా, 2500 సంవత్సరముల క్రితము ఉనికి లోకి వచ్చిన ఒక నగరములో ఒకటి కట్టబడును. ఇప్పుడు రోమ్ ఇటలీలో కట్టబడుచున్న దేవాలయమును గూర్చి నేను మాట్లాడుచున్నాను.

ప్రతీ దేవాలయమూ అదే పాత్రలను నిర్వహించుచూ ఒకే విధమైన దీవెనలు మరియు విధులతో కూడిన దేవుని యొక్క గృహము. రోమ్ ఇటలీ దేవాలయము, ప్రత్యేకముగా, ప్రపంచములో అత్యంత చారిత్రాత్మక ప్రదేశములలో ఒకటైన, ప్రాచీన అపొస్తలులైన పేతురు మరియు పౌలు క్రీస్తు యొక్క సువార్తను బోధించిన మరియు ఇద్దరూ హతఃస్సాక్షులు గావించబడిన పట్టణములో కట్టబడుచున్నది.

గత అక్టోబరులో, రోమ్ యొక్క ఈశాన్య భాగములో ఒక చక్కని పచ్చని స్థలములో మేము కూడినప్పుడు, మేము శంకుస్థాపన చేయుచుండగా ప్రతిష్టించు ప్రార్థన చేయుట నా యొక్క అవకాశమైయుండెను. ఇటాలియన్ సెనేటర్ లూసియో మలన్ మరియు రోమ్ యొక్క ఉప మేయర్ గియుసెప్ సియార్డీ లను షవల్ తో మట్టి తిరగవేయుటకు మొదటివారిగానుండమని ఆహ్వానించుటకు ప్రేరేపించబడితిని. మనము వారి పట్టణములో దేవాలయము నిర్మించుటకు అనుమతించుటకు నిర్ణయము తీసుకొనుటలో వారిద్దరూ భాగమైయున్నారు.

ఆ దినము మేఘావృతమై ఉన్నప్పటికీ వేడిగానే ఉండెను, వర్షము భయపెట్టినప్పటికీ ఒకటి రెండు చుక్కలకంటే ఎక్కువ పడలేదు. అద్భుతమైన గాయక బృందము ఇటలీ భాషలో సుందరమైన "The Spirit of God," యొక్క రాగములు పాడగా చూచువారికి సర్వశక్తివంతుడైన దేవునికి మహిమకరమైన స్తుతి మరియు కృతజ్ఞతలతో కూడిన కీర్తన ద్వారా భూమి మరియు ఆకాశము ఒకటి చేయబడినదా అను భావము కలిగెను. కన్నీళ్ళు నియంత్రించబడలేకుండెను.

రాబోవు ఒక దినమున, ఈ నిత్యమైన పట్టణమందున్న విశ్వాసులు, దేవుని యొక్క పవిత్ర గృహమునందు నిత్యమైన స్వభావము కలిగిన విధులను పొందెదరు.

ఇప్పుడు రోమ్ నందు నిర్మాణములోనున్న దేవాలయము కొరకు మరియు ఇంకా ఎక్కడెక్కడ నిర్మించబడుచున్నవో వాటన్నిటి కొరకూ నా అంతులేని కృతజ్ఞతను వ్యక్తము చేయుచున్నాను. వాటిలో ప్రతియొక్కటీ లోకమునకు

వెలుగుగా, మన నిత్య తండ్రియైన దేవుడు జీవించుచున్నాడు, మరియు ఆయన మనలను మరియు నిజానికి అన్నితరముల యొక్క కుమారులు మరియు కుమార్తెలను దీవించుటకు కోరుచున్నారనుసాక్ష్యము యొక్క వ్యక్తీకరణ. మన దేవాలయములలో ప్రతియొక్కటీ భూమి పైన మన జీవితము వలె మరణము తరువాత జీవితము కూడా చాలా నిజమైనదిగా ఉన్నదని మన సాక్ష్యము యొక్క వ్యక్తీకరణ. అదే నేను సాక్ష్యమిచ్చుచున్నాను.

నా ప్రియ సహోదరీ సహోదరులారా, దేవాలయమునకు హాజరగుటకు మరియు మన హృదయములలో మరియు మన గృహములలో దేవాలయము యొక్క ఆత్మను కలిగియుండుటకు ఏ త్యాగములు అవసరమగునో అవన్నీ మనము చేయుదుముగాక. మనము పరలోక తండ్రి యొక్క రాజ్యములో నిత్యజీవితమును మరియు ఉన్నతస్థితిని పొందునట్లు మనకొరకు అత్యుత్తమ త్యాగమును చేసిన మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క అడుగుజాడలలో నడిచెదముగాక. ఇది నా మన:పూర్వక ప్రార్ధన, దీనిని మన రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క నామములో అర్పించుచున్నాను. ఆమేన్.

**వివరణలు**

1. జోసఫ్ ఎఫ్. స్మిత్, 1902 అక్టోబరు కాన్ఫరెన్సునందు, 3.
2. See Vilson Felipe Santiago and Linda Ritchie Archibald, “From Amazon Basin to Temple,” *Church News,* Mar. 13, 1993, 6.
3. See C. Jay Larson, “Temple Moments: Impossible Desire,” *Church News,* Mar. 16, 1996, 16.
4. Heber C. Kimball, in Orson F. Whitney, *Life of Heber C. Kimball* (1945), 67.
5. *Teachings of Presidents of the Church: Joseph F. Smith* (1998), 247.
6. *The Teachings of Spencer W. Kimball,* ed. Edward L. Kimball (1982), 301.
7. జానిస్ కాప్ప్ పెర్రీ, “దేవాలయమును చూచుట నాకెంతో ఇష్టము,” *Children’s Songbook,* 95.

© 2011 by Intellectual Reserve, అన్ని హక్కులూ కలిగియున్నది. యుఎస్ఎ లో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము 6/10. అనువాద ఆమోదము 6/10.
Translation of *First Presidency Message, May 2011.* Telugu 09765 421

# మనకాలము కొరకు బోధనలు

నాల్గవ ఆదివారము మెల్కీసెదకు యాజకత్వము మరియు ఉపశమన సమాజము యొక్క పాఠములు “మన సమయము యొక్క బోధనలు” ప్రత్యేకించబడినవి. ప్రతి పాఠము, ఇటీవలి ప్రధాన సమావేశములో ఇవ్వబడిన ఒకటి లేక మరెక్కువ సందేశముల నుండి తయారుచేయబడవచ్చును. ఏ సందేశములు ఉపయోగించబడవచ్చునో స్టేకు మరియు జిల్లా అధ్యక్షులు ఎంపిక చేయవచ్చును లేదా ఆ బాధ్యతను బ్రాంచి అధ్యక్షులకు అప్పగించవచ్చును. నాయకులు మెల్కీసెదకు యాజకత్వ సహోదరులు మరియు ఉపశమన సమాజ సహోదరీలు ఒకే ఆదివారము ఒకే సందేశములను అధ్యయనము చేయుట యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పవలెను.

నాల్గవ ఆదివారము పాఠములకు హాజరగుచున్న వారు ఇటీవలి సర్వసభ్య సమావేశపు సంచిక యొక్క ప్రతిని అధ్యయనము చేసి తీసుకువచ్చుటకు ప్రోత్సహించుచున్నాము.

ప్రసంగముల నుండి పాఠమును తయారుచేయుటకు సూచనలు

ఈ ప్రసంగము(ల) ను మీరు అధ్యయనము చేయుచుండగా పరిశుద్ధాత్మ మీతో నుండునట్లు మీరు ప్రార్థించుము. ఇతర వనరులు ఉపయోగించి సిద్ధపడుటకు మీరు శోధింపబడవచ్చును. కానీ సమావేశపు సందేశములు అనుమతించబడిన పాఠ్యాంశములు. సంఘము యొక్క ఇటీవల సర్వసభ్య సమావేశములలో బోధించబడిన ప్రకారము సువార్తను నేర్చుకొని దాని ప్రకారము జీవించుటకు ఇతరులకు సహాయము చేయుట మీ యొక్క బాధ్యత.


తరగతి సభ్యుల యొక్క అవసరములను తీర్చు సిద్ధాంతములు మరియు నియమముల కొరకు చూచుచూ ఆ ప్రసంగము (ల) ను పునర్వీక్షించుము. ఈ సత్యములను బోధించుటకు మీకు సహాయము చేయు కథలు, లేఖన ఉటంకములు, మరియు సందేశము(ల) లోని వ్యాఖ్యానముల కొరకు కూడా వెదకుము.

సిద్ధాంతములు మరియు నియమములను బోధించుటకు ఒక పాఠ్య ప్రణాళిక చేయుము. మీ పాఠ్య ప్రణాళిక తరగతి సభ్యులకు సహాయము చేయు ప్రశ్నలను కలిగియుండవలెను.

- ఆ సందేశము(ల)లో సిద్ధాంతములు మరియు నియమముల కొరకు చూడుము.
- వాటి అర్థమును గూర్చి ఆలోచించుము.
- మీకు అర్థమైనదానిని, ఉపాయములను, అనుభవములను మరియు సాక్ష్యమును పంచుము.
- ఈ నియమములను మరియు సిద్ధాంతములను వారి జీవితములలో అన్వయించుము.

| నెలలు | నాల్గవ ఆదివారపు పాఠ్యాంశములు |
|---|---|
| మే 2011 – అక్టోబరు 2011 | మే 2011 లయహోనా* నందు ముద్రించబడిన ప్రసంగములు |
| నవంబరు 2011 – ఏప్రిల్ 2012 | నవంబరు 2011 లయహోనా* నందు ముద్రించబడు ప్రసంగములు |

*ఈ ప్రసంగములు (అనేక భాషలలో) conference.lds.org నందు లభ్యమగును.



**అధ్యక్షుడు హెన్రీ బి. ఐరింగ్**
ప్రథమ అధ్యక్షత్వములోని మొదటి సలహాదారులు.

# ప్రథమ అధ్యక్షత్వములోని మొదటి సలహాదారులు.

ప్రేమతో దేవునికొరకు మరియు ఆయన పని కొరకు తమను తాము మరియు తాము కలిగియున్నదానిని సమర్పించుకొన్నవారు ప్రభువు మార్గములో భౌతిక అవసరములలో ఉన్నవారికి సహాయము చేయుటకు అవసరమైయున్నారు.

నా ప్రియ సహోదరీ సహోదరులారా, భూమిపైన తన పిల్లల మధ్యనున్న పేదవారికి మరియు అవసరతలోనున్నవారికి సేవచేయుటకు ప్రభువు చేసియున్నవాటిని మరియు చేయుచున్నవాటిని కొనియాడుటయే నా సందేశము యొక్క ఉద్దేశ్యము. ఆయన అవసరతలోనున్న తన పిల్లలను మరియు సహాయము చేయకోరుచున్నవారిని ప్రేమించుచున్నారు. సహాయము అవసరమైయున్నవారినీ మరియు దానిని అందించువారినీ దీవించుటకు మార్గములను ఏర్పాటు చేసారు.

మన పరలోక తండ్రి భూమి అంతటా ఆహారము కొరకు మరియు వారి శరీరములను కప్పుకొనుటకు వస్త్రములను మరియు తమ కొరకు తాము సమకూర్చుకొనుటనుండి వచ్చు గౌరవార్థమైన జీవితము కొరకు వేడుకొను తన బిడ్డలయొక్క ప్రార్థనలను ఆలకించును. భూమిపైన పురుషులను మరియు స్త్రీలను ఆయనే ఉంచినప్పటి నుండి ఆయన ఆ మనవులను వినియున్నారు.

మీరు నివసించుచున్న ప్రదేశములనుండి మరియు ప్రపంచమంతటి నుండీ ఆ అవసరతలను గూర్చి వినినప్పుడు తరచుగా మీ హృదయము సానుభూతితో కదిలించబడును. ఎవరైనా ఉద్యోగము కొరకు ఇబ్బంది పడుచున్నవారిని మీరు కలిసినప్పుడు సహాయము చేయుటకు కోరికను మీరు అనుభూతిచెందుదురు. దీనిని మీరు ఒక విధవరాలి గృహములోనికి వెళ్ళి ఆమె ఆహారము లేకుండా ఉండుట చూచినప్పుడు దానిని అనుభూతి చెందుదురు. భూకంపము లేక అగ్నిచేత నాశనము చేయబడిన వారి గృహ శిథిలములలో కూర్చుని ఏడ్చుచున్న పిల్లల ఫోటోలు చూచినప్పుడు మీరు ఆ సహాయము చేయు కోరికను కలిగియుందురు.

ప్రభువు వారి ఏడ్పులను వినును మరియు వారి కొరకు మీ లోతైన కనికరమును కలిగియుండును కనుక, కాలము ఆరంభము నుండి ఆయన తన శిష్యులకు సహాయపడుటకు మార్గములను అందించెను. వారి సమయమును, వారి ఆస్తిని, మరియు ఇతరులకు సేవ చేయుటలో ఆయనతో చేరుటకు వారికై వారిని సమర్పించుకొనమని ఆయన తన బిడ్డలను ఆహ్వానించెను.

ఆయన సహాయము చేయు విధానము కొన్ని సార్లు “సమర్పణ యొక్క చట్టమును జీవించుట,” అని పిలువబడెను. మరో కాలములో ఆయన మార్గము “ఐక్యమైన క్రమము” అని పిలువబడెను. మన కాలములో అది “సంఘ సంక్షేమ కార్యక్రమము” అని పిలవబడుచున్నది.

పేర్లు మరియు అమలు చేయు విధానములు జనుల అవసరములు మరియు పరిస్థితులకు సరిపోవునట్లు మార్చబడినవి. కానీ ఎల్లప్పుడూ ప్రభువు యొక్క విధానములో భౌతిక అవసరతలలోనున్నవారికి సహాయము చేయుటకు దేవుని కొరకు మరియు ఆయన కార్యముకొరకు తమను తాము మరియు తాము కలిగియున్నవాటిని సమర్పించుకొను జనుల యొక్క అవసరము ఉన్నది.

అవసరతలోనున్నవారిని లేవనెత్తుటకు ఆయన కార్యములో పాల్గొనుటకు మనలను ఆయన ఆహ్వానించియున్నారు మరియు ఆజ్ఞాపించియున్నారు. ఆ విధముగా చేయుటకు బాప్తిస్మపు నీటిలో మరియు దేవుని పరిశుద్ధ దేవాలయములలో నిబంధన చేయుదుము. మనము ఆదివారము సంస్కారమునందు

పాల్గొనినప్పుడు ఆ నిబంధనను తిరిగి క్రొత్తదిగా చేయుదుము.

అవసరములోనున్న ఇతరులకు సహాయముచేయుటకు ఆయన మనకిచ్చిన అవకాశములలో కొన్నింటిని వివరించుటయే నేడు నా ఉద్దేశ్యము. మనకున్న కొద్ది సమయములో వాటన్నిటి గురించీ నేను మాట్లాడలేను. అలా చేయుటకు మీకు జ్ఞాపకము చేయుటకు మరియు మీ ఒడంబడికను బలపరచుటకు నేను ఆశిస్తున్నాను.

నేను చిన్నపిల్లవానిగానున్నప్పటినుండీ ఈ కార్యమునకు ప్రభువు యొక్క ఆహ్వానమును గూర్చి నేను పాడిన ఒక పాట ఉన్నది. నా బాల్యములో దాని మాటల శక్తి కంటే ఆనందముగా ఉండు దాని రాగమునకు ఎక్కువ శ్రద్ధ చూపాను. నేడు మీ హృదయములలో ఆ వచనములు ప్రభావితం చేస్తాయని నేను ప్రార్థిస్తున్నాను. ఆ మాటలను మనము మరలా విందాము:

*నేడు లోకంలో ఏ మంచిది ఏదైనా*
*చేసానా?*
*అవసరములో ఉన్న ఎవరికైనా*
*సహాయంచేసానా?*
*విచారించు వ్యక్తిని సంతోషపరిచానా,*
*ఎవరినైనా ఆనందపరిచానా?*
*లేనియెడల, నేను నిజంగానే*
*విఫలమయ్యాను.*
*ఎవరి భారమేమైనా తేలికయ్యిందా*
*నేను పంచుకునేదుకు*
*సిద్ధపడినందుకు?*
*రోగగ్రస్తులు లేదా అలసిన వారెవరికైనా*
*నేను సహాయపడ్డానా?*
*వారికి నా సహాయం అవసరమైనప్పుడు*
*నేను సహాయపడ్డానా?*
*అప్పుడు ఉత్సాహము పొంది ఇంకా*
*ఎక్కువ చేయుము*
*పరలోకములో మీ బహుమానము*
*యొక్క స్వప్నము కంటే.*
*మంచి క్రియలు చేయుట*
*సంతోషకరమైనది, లెక్కింపలేని*
*ఆనందము,*
*కర్తవ్యము మరియు ప్రేమల యొక్క*
*బహుమానము.*[1]

దేవుడు మనందరికీ క్రమముగా అప్రమత్తము చేయు పిలుపులను అందించును. కొన్నిసార్లు అది అవసరతలోనున్న ఒకరి పట్ల సానుభూతితో కూడిన ఒక ఆకస్మిక భావము కావచ్చును. ఒక పిల్లవాడు పడి మోకాలు కొట్టుకు పోవుట చూచినప్పుడు ఒక తండ్రికి అది కలిగియుండవచ్చును. రాత్రియందు భయపడిన తన బిడ్డ యొక్క ఏడుపును ఆమె వినినప్పుడు ఒక తల్లికి దానిని అనుభవించి యుండవచ్చు. ఒక కుమారుడు లేదా కుమార్తె పాఠశాలలో విచారము లేదా భయంతో కనపడిన ఒకరిపట్ల ఆ సానుభూతిని అనుభూతి చెందియుండవచ్చును.

మనకేమాత్రము తెలియనివారి పట్ల సానుభూతితో కూడిన భావములతో మనమందరమూ ప్రభావితం చేయబడియున్నాము. ఉదాహరణకు, జపాన్‌లో భూకంపము కారణంగా పసిఫిక్ మహాసముద్రములో అలలు ఎగసిపడుతున్న వార్తను వినినప్పుడు గాయపడియుండగల వారిని గూర్చి మీరు చింతించియున్నారు.

ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్‌లో వరదలను గూర్చి తెలుసుకొన్నప్పుడు మీలో వేలమందికి ఆ సానుభూతి యొక్క భావము కలిగింది. వార్తా పత్రికలు ఎంతమంది అవసరతలో ఉన్నారో లెక్కించెను. కాని మీలో అనేకలు ఆ జనుల యొక్క బాధను మీ మనస్సులో అనుభవించారు. అప్రమత్తమగుటకు ఆ పిలుపుకు ఆస్ట్రేలియాలోని 1500 మంది లేక ఎక్కువమంది సంఘసభ్యులు సహాయము చేయుటకు మరియు ఓదార్చుటకు స్వచ్ఛందముగా ముందుకు వచ్చినప్పుడు జవాబివ్వబడింది.

వారి నిబంధనల ప్రకారము చేయుటకు సానుభూతి యొక్క భావాలను నిర్ణయముగా మార్చుకున్నారు. అవసరతలో ఉండి సహాయమును పొందిన వ్యక్తి మరియు దానిని చేయుటకు వచ్చిన అవకాశమును తీసుకొన్న వ్యక్తికి వచ్చు దీవెనలను నేను చూసాను.

తెలివైన తల్లిదండ్రులు ఇతరుల యొక్క ప్రతీ అవసరతనూ వారి కుమార్తెల మరియు కుమారుల జీవితాలలోనికి దీవెనలను తెచ్చుటకు మార్గముగా చూస్తారు. ఇటీవల ముగ్గురు పిల్లలు చాలా రుచికరమైన ఆహారమున్న పాత్రలను మా గుమ్మము వద్దకు మోసుకొని తెచ్చారు. మాకు సహాయము అవసరమని వారి తల్లిదండ్రులకు తెలుసు మరియు మాకు సేవ చేయు అవకాశములో వారి పిల్లలను కూడా చేర్చియున్నారు.

వారి ఔదార్యముతో కూడిన సేవ ద్వారా ఆ తల్లిదండ్రులు మా కుటుంబమును దీవించియున్నారు. ఇచ్చుటలో వారి పిల్లలను పాల్గొనుటకు అనుమతించుట ద్వారా, వారి మనుమలకు ఆ దీవెనలను అందించారు. మా ఇంటి నుండి వెళ్ళుచుండగా ఆ పిల్లల యొక్క నవ్వులు ఇది జరుగుననని నా నమ్మకమును బలపరచాయి. ప్రభువు కొరకు దయగల సేవను చేయుట వలన వారనుభూతిచెందిన సంతోషమును వారి పిల్లలకు చెపుతారు. మా నాన్న అడిగినందుకు ఒక పొరుగువారి కలుపు మొక్కలను నేను తీసినప్పుడు బాల్యము నందలి నెమ్మదియైన సంతృప్తిగల భావన నాకు గుర్తున్నది. నేను ఎప్పుడైనా ఇచ్చుటకు ఆహ్వానించబడినప్పుడు "పని మధురమైనది, నా దేవా, నా రాజా,"[2] అను పాటను నేను గుర్తుచేసుకొంటాను మరియు నమ్ముతాను.

సబ్బాతు దినమున ప్రభువును ఆరాధించుట నుండి వచ్చు ఆనందమును వర్ణించుటకు ఆ పదములు వ్రాయబడినవని నాకు తెలుసు. కాని మా గుమ్మమువద్ద ఆ పిల్లలు వారములోని రోజులో ప్రభువు యొక్క పనిని చేయుటలోని ఆనందమును అనుభవిస్తున్నారు. మరియు వారి తల్లిదండ్రులు మంచి చేయుటకు మరియు తరాలకు సంతోషమును వ్యాప్తి చేయుటకు అవకాశమును చూసారు.

అవసరతలోనున్న వారికి శ్రద్ధవహించు ప్రభువు విధానము తల్లిదండ్రులకు వారి పిల్లలను దీవించుటకు మరొక అవకాశమునిచ్చును. ఒక చిన్నబిడ్డ తాను సంస్కారపు సమావేశానికి ముందు అతడు సమావేశమందిరానికి రాగానే బిషప్పుకు తన కుటుంబపు విరాళమున్న కవరును అందించెను.

ఆ పిల్లవాడు మరియు ఆ కుటుంబము నాకు తెలుసు. ఆ వార్డులో అవసరతలోనున్నవారినొకరిని గురించి వారు అప్పుడే తెలుసుకొన్నారు. ఆ బాలుని తండ్రి వారు సాధారణముగా చెల్లించే ఉపవాన అర్పణకంటే ధారాళముగా కవరులోనుంచుచూ ఆ పిల్లవాని చెవిలో ఆయన ఇలా చెప్పియున్నాడు. "మనము ఈరోజు ఉపవాసము చేసి అవసరతలోనున్నవారి కొరకు ప్రార్ధనచేసాము. మన తరపున ఈ కవరును బిషప్పుకు అందజేయి. మనకంటే ఎక్కువ అవసరతలోనున్నవారికి ఆయన దీనిని అందజేస్తారని నాకు తెలుసు."

ఆ ఆదివారము ఆకలినొప్పులకు బదులుగా ఆ బాలుడు ఆ వెచ్చని సంతోషపు భావాన్ని గుర్తుంచుకొంటాడు. అతని నవ్వునుండి మరియు అతడు కుటుంబము యొక్క అర్పణను పేదవారికి చేర్చుటలో తన తండ్రి యొక్క గొప్ప నమ్మకమును భావించి ఆ కవరును గట్టిగా పట్టుకొనిన విధానమునుండి నేను చెప్పగలను. అతడు ఆ రోజును తాను పరిచారకుని ఉన్నప్పుడు, బహుశా ఎన్నటికీ గుర్తుంచుకొంటాడు.

సంవత్సరాల క్రితం ఐడహోలో ప్రభువు కొరకు జనులకు సహాయము చేసిన వ్యక్తుల ముఖములలో అటువంటి ఆనందమును నేను చూసాను. జూన్ 5, 1976 శనివారమున టెటన్ డ్యాము బ్రద్దలైనది. 11 మంది మనుషులు మరణించారు. కొద్దిగంటలలో వేలాదిమంది వారి గృహములను వీడవలసివచ్చినది. కొన్ని ఇళ్ళు కొట్టుకుపోయినవి. వందలాది నివాసములు నివసించుటకు యోగ్యముగా చేయబడుటకు యజమానుల శ్రమను మించి చాలా ఎక్కువ అవసరమయ్యెను.

ఆ దుర్ఘటన గూర్చి వినినవారు సానుభూతిని చూపిరి మరియు మంచి చేయుటకు పిలుపును అనుభూతి చెందిరి. పొరుగువారు, బిషప్పులు, ఉపశమన సమాజ అధ్యక్షులు, కోరముల నాయకులు, గృహ బోధకులు, మరియు దర్శించు బోధకులు వరద నీటితో నింపబడిన ఇతరుల ఇళ్ళను శుభ్రము చేయుటకు వారి గృహములను, ఉద్యోగములను వదలి వచ్చిరి.

ఒక దంపతులు రెక్స్‌బర్గ్ నుండి వారి సెలవులు గడిపి వరద తరువాత అప్పుడే వచ్చారు. వారి స్వంత ఇల్లు చూచుకొనుటకు వెళ్ళలేదు. బదులుగా, వారి ఎక్కడ సహాయము చేయవలెనో అడుగుటకు వారు తమ బిషప్పును కనుగొన్నారు. అవసరతలోనున్న ఒక కుటుంబమునకు ఆయన వారిని పంపాడు.

కొన్ని రోజుల తరువాత వారి స్వంత ఇంటిని పరిశీలించటానికి వెళ్ళారు. అది లేదు, వరదలో కొట్టుకొనిపోయింది. వారు తిరిగి బిషప్పు ఇంటికి నడచి వెళ్ళి "ఇప్పుడు, మేము ఏమి చేయాలని మీరు కోరతారు?" అని అడిగారు.

మీరు ఎక్కడ నివసించుచున్ననూ ఆ సానుభూతి యొక్క అద్భుతము నిస్వార్ధమైన చర్యగా మారుటను మీరు చూచియున్నారు. అది గొప్ప ప్రకృతి వైపరీత్యము సంభవించినప్పుడే కానక్కరలేదు. దీనిని నేను ఒక యాజకత్వ సమావేశములో ఒక సహోదరుడు లేచి నిలబడి తమను తాము పోషించుకొనుటకు అతడు లేక ఆమె యొక్క కుటుంబము కొరకు ఉద్యోగమును వెదకుచున్న ఒక పురుషుడు లేక స్త్రీ గూర్చి వివరించుటను నేను చూచియున్నాను. ఆ గదిలో సానుభూతిని నేను చూసాను, కానీ ఉద్యోగము అవసరమైన వ్యక్తికి పనిని ఇవ్వగల వ్యక్తుల పేర్లను కొంతమంది సూచించారు.

ఆ యాజకత్వ కోరములో జరిగినది, ఐడహోలో వరదతో నిండిన ఇళ్ళలో జరిగినది, గొప్ప అవసరతలో నున్నవారు తిరిగి స్వయం ప్రతిపత్తిగల వారగుటకు ప్రభువు యొక్క విధానములో సహాయము చేయుట యొక్క ప్రత్యక్షత. మనము సానుభూతిని అనుభూతి చెందుతాము, మరియు సహాయము చేయుటకు ప్రభువు యొక్క విధానములో ఎలా పనిచేయాలో మనకు తెలుసు.

ఈ సంవత్సరము మనము సంఘ సంక్షేమ కార్యక్రమము యొక్క 75వ వార్షికోత్సవమును జరుపుకొనుచున్నాము. "గొప్ప ఆర్ధిక సంక్షోభము" సంభవించిన సమయములో ఉద్యోగములు, పొలములు మరియు గృహములు కోల్పోయినవారి అవసరములు తీర్చుటకు ఇది ప్రారంభించబడింది.

పరలోక తండ్రి యొక్క బిడ్డల గొప్ప భౌతిక అవసరతలు గతములో వచ్చినట్లే మరియుఅన్ని సమయాలలో వచ్చునట్లే మరలా మన కాలములో కూడా వచ్చినవి. సంఘ సంక్షేమ కార్యక్రమము యొక్క మూలములలోనున్న నియమములు ఒక సమయమునకు లేక ఒక ప్రదేశము కొరకైనవి మాత్రము కాదు. అవి అన్ని సమయములకు మరియు అన్ని ప్రదేశములకొరకైనవి.

ఆ నియమములు ఆత్మ సంబంధమైనవి మరియు నిత్యమైనవి. ఆ కారణముగా వాటిని అర్ధము చేసుకొనుట మరియు వాటిని మన హృదయముల లోతులో ఉంచుకొనుట ఎక్కడైనా ఎప్పుడైనా ప్రభువు మనలను ఆహ్వానించినప్పుడు సహాయము చేయు అవకాశములను చూచుటను మరియు తీసుకొనుటను మనకు సాధ్యము చేయును.

ప్రభువు యొక్క విధానములో నేను సహాయము చేయగోరినప్పుడు మరియు నేను ఇతరులచేత సహాయము చేయబడినప్పుడు నన్ను నడిపించిన కొన్ని నియమములు ఇక్కడున్నాయి.

ముందుగా, తమకొరకు తాము మరియు తమ కుటుంబము కొరకు సమకూర్చుకొనగలిగినప్పుడు, తరువాత ఇతరుల కొరకు శ్రద్ధవహించుటకు చేరగలిగినప్పుడు, ప్రతిఒక్కరు సంతోషముగానుంటారు. నా అవసరతలను సమకూర్చుటకు నాకు సహాయపడిన వారికి నేను కృతజ్ఞత కలిగియున్నాను. నేను స్వయం ప్రతిపత్తిని పొందుటకు సహాయము చేసినవారికి నేను సంవత్సరములుగా మరింత కృతజ్ఞతను కలిగియున్నాను. నాకు గల అదనపు వనరులలో కొన్నిటిని ఇతరులకు ఎలా సహాయము చేయాలో నాకు చూపినవారికి నేను మిక్కిలి కృతజ్ఞత కలిగియున్నాను.

అదనముగా కలిగియుండుటకు మార్గము నేను సంపాదించే

దానికంటేతక్కువ ఖర్చుపెట్టుట అని నేను నేర్చుకొన్నాను. ఆ సమృద్ధితో పుచ్చుకొనుట కంటే ఇచ్చుట నిజముగా మేలైనదని నేను నేర్చుకోగలిగాను. దీనికి కొంతవరకూ కారణమేమిటంటే మనము ప్రభువు విధానములో సహాయము చేసినప్పుడు ఆయన మనలను దీవిస్తారు.

సంక్షేమ కార్యక్రమమును గూర్చి అధ్యక్షుడు మారియన్ జి. రోమ్ని ఇలా అన్నారు, "ఈ కార్యక్రమములో మీరు పేదవారైపోయేటంతగా మీరు ఇవ్వలేరు." తరువాత ఆయన ఆయన మిషను అధ్యక్షుడు మెల్విన్ జె. బాల్లర్డ్ చెప్పినదానిని ఇలా వ్యాఖ్యానించారు: "ఒక వ్యక్తి ప్రభువు నుండి గొప్ప దీవెనలు ఇవ్వబడకుండా ఆ వ్యక్తి ఆయనకు చిన్నది కూడా ఏదీ తిరిగి ఇవ్వలేడు."[3]

ఇది సత్యమని నా జీవితములో తెలుసుకున్నాను. నేను అవసరతలోనున్న నా పరలోక తండ్రి యొక్క బిడ్డలకు నేను ఔదార్యముగా ఉన్నప్పుడు ఆయన నా పట్ల ఔదార్యముగా ఉండును.

సంక్షేమ కార్యక్రమములో నన్ను నడిపించిన రెండవ సువార్త నియమము ఐకమత్యము యొక్క శక్తి మరియు దీవెన. అధ్యక్షుడు రూబెన్ జె.క్లార్క్ దానిని ఈవిధంగా చెప్పారు: "ఆ విధముగా ఇచ్చుట అన్నిరకముల ఉద్యోగాలు చేసేవారు మరియు విద్యలు నేర్చినవారు సంక్షేమ పండ్ల తోటలో లేక మరో పనిలో కలిసి పనిచేయటం చాలా వరకూ ఐక్య సహోదరత్వపు భావనను తీసుకు వచ్చినది."[4]

ఆ విధముగా ఎక్కువ చేయబడిన సహోదరత్వపు భావన ఇచ్చువారికీ మరియు తీసుకొనువారి యదార్థమైనది. ఈ రోజు వరకు, రెక్స్‌బర్గ్‌లె వరదతో ముంచబడిన అతని ఇంటిలో ఆయనతో కలిసి నేను పారతో మట్టి తీయగా అతడు నాతో అనుబంధమును అనుభూతి చెందెను. తన కొరకు, తన కుటుంబము కొరకు తాను చేయగలిగిన సమస్తము చేసినందుకు గొప్ప వ్యక్తిగత గౌరవమును అతడు కలిగియుండును. మేము ఒంటరిగా పనిచేసిన యెడల, మేమిరువురము ఆత్మీయ దీవెనను కోల్పోయేవారము.

అది నన్ను సంక్షేమ కార్యక్రమములో మూడవ నియమమునకు నడిపించును. ఇతరుల పట్ల శ్రద్ధవహించుట ద్వారా వారు ఒకరిపట్ల ఒకరు శ్రద్ధ వహించుట నేర్చుకొనులాగున మీతో పాటూ మీ కుటుంబమును పనిలో చేర్చుము. అవసరతలోనున్న ఇతరులకు సేవచేయుటకు మీతోపాటూ పనిచేయు మీ కుమారులు, మీ కుమార్తెలు వారు అవసరతలోనున్నప్పుడు ఒకరికొకరు సహాయము చేసుకొనే అవకాశము ఎక్కువగానుండును.

సంఘ సంక్షేమ కార్యక్రమము యొక్క నాల్గవ విలువైన నియమము నేను బిషప్పుగానున్నప్పుడు నేర్చుకొన్నాను. పేదవారిని వెదకమను లేఖనపు ఆజ్ఞను అనుసరించుట నుండి ఇది వచ్చినది. వారు మరియు వారి కుటుంబములు చేయగలిగిన సమస్తమును చేసిన తరువాత కూడా సహాయము అవసరముగల వారిని వెదకుట బిషప్పు యొక్క విధి. "వెదకుడి మీకు దొరకును"[5] సాధ్యము చేయుటకు సత్యమును కనుగొనుటకు చేసినట్టుగానే పేదవారికి శ్రద్ధవహించుటలో కూడా పరిశుద్ధాత్మను ప్రభువు పంపునని నేను కనుగొనియున్నాను. కానీ ఉపశమన సమాజపు అధ్యక్షురాలిని కూడా భాగస్తురాలిని చేయుట కూడా నేర్చుకున్నాను. మీకంటే ముందు ఆమెకు బయల్పాటు రావచ్చును.

రాబోవు నెలలలో మీలో కొందరికి ఆ ప్రేరేపణ అవసరమగును. సంఘ సంక్షేమ కార్యక్రమము యొక్క 75వ వార్షికోత్సవమును పురస్కరించుకొని ప్రపంచమంతటా సభ్యులు "ఒక రోజు సేవ," కార్యక్రమములలో పాల్గొనుటకు ఆహ్వానించబడుదురు. నాయకులు మరియు సభ్యులు ఈ ప్రాజెక్టులు ప్రణాళిక చేయుటకు బయల్పాటును వెదకెదరు.

మీరు ఈ సేవా ప్రాజెక్టు ను ప్రణాళిక చేయుచుండగా నేను మూడు సలహాలనిస్తాను.

మొదటగా, మిమ్మల్ని మీరు ఆత్మీయంగా సిద్ధపరచుకొనండి. రక్షకుని ప్రాయశ్చిత్తఃము చేత హృదయములు మృదువు చేయబడితేనే వ్యక్తులుగా మరియు సమాజములో భాగంగా మన పరలోక తండ్రి యొకబిడ్డల జీవితములను ఆత్మీయంగా మరియు భౌతికంగా దీవించగల ప్రాజెక్టు యొక్క లక్ష్యమును మీరు చూడగలరు.

నా రెండవ సలహా మీ సేవను పొందు వారిని రాజ్యమునుండి మరియు సమాజమునుండిఎంపిక చేసి, వారి అవసరతలు సహాయము చేయువారి యొక్క హృదయములను తాకు విధముగానుండునట్లు ఎంచుకొనండి. మీరు సేవ చేయు జనులు మీ ప్రేమను అనుభూతి చెందుతారు. మీరు అనుభవించు ఆ ప్రేమ, పాట వాగ్దానము చేసినట్లుగా, వారి భౌతిక అవసరతలను తీర్చుటకంటే వారు సంతోష పడేలాగ చేస్తుంది.

నా చివరి సలహా ఏమనగా కుటుంబముల, కోరముల, సహాయక వ్యవస్థలు, మీ సమాజములలో మీకు తెలిసిన జనుల అనుబంధముల యొక్క శక్తిని ఉపయోగించుటకు ప్రణాళిక చేయండి. మీరు ఇచ్చు పరిచర్య యొక్క మంచి ప్రభావములు ఐక్యతా భావములను ఎక్కువ చేయును. కుటుంబములలో, సంఘములో మరియు సమాజములలో ఆ ఐక్యతా భావములు పెరుగును, మరియు ప్రాజెక్టులు ముగిసిన తరువాత చాలాకాలము అవి తరగని వారసత్వముగా వచ్చును.

నేను మిమ్మల్ని ఎంతగా అభినందిస్తున్నానో చెప్పుటకు ఇది నా అవకాశము. మీరు ప్రభువు కొరకు ప్రేమతో ఇచ్చిన పరిచర్య మీరు సహాయము చేసినవారిని నేను కలిసినప్పుడు నేను కలిసిన జనులనుండి ఆ కృతజ్ఞతకు గ్రహీతనయ్యాను.

మీరు వారికి ప్రభువు యొక్క విధానములో సహాయము చేసినప్పుడు వారిని మానసికముగా పైకిలేవనెత్తుచున్నారు. మీరు మరియు మీవలె వినయముగల రక్షకుని యొక్క శిష్యులు ఉచితముగా ఇతరులకు సేవచేసియున్నారు వారు ధారాళముగా నాకు కృతజ్ఞత వ్యక్తము చేసియున్నారు.

మీతో కలిసి పనిచేసిన జనులనుండి నేను అదే వ్యక్తీకరణను పొందుచున్నాను. ఒకసారి అధ్యక్షులు ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ ప్రక్కన నిలబడియుండుట నాకు

గుర్తున్నది. మేము ప్రభువు యొక్క సంఘములో సేవను గూర్చి మాట్లాడుకొనుచున్నాము. "నేను ఈ పనిని ప్రేమిస్తున్నాను. ఇది పనియే!"[6] అని ఆయన యౌవన బలముతో తన చేతిని ఉద్రేకముతో కదిలిస్తూ చెప్పినప్పుడు నన్ను ఆశ్చర్యపరిచారు.

బోధకుని తరపున మన పరలోక తండ్రి యొక్క పిల్లలకు సేవ చేయుటలో మీ పని కొరకై నేను కృతజ్ఞతను వ్యక్తం చేయుచున్నాను. ఆయన మిమ్మల్ని ఎరుగును, మీ శ్రమను, శ్రద్ధను, మరియు త్యాగమును ఆయన చూచున్నారు. ప్రభువు కొరకు మీరు సహాయపడిన వారి ఆనందములో మీ శ్రమ యొక్క ఫలములు చూచు దీవెనను ఆయన మీకు ఇచ్చునని నా ప్రార్థన.

తండ్రియైన దేవుడు జీవించుచున్నారు మరియు మన ప్రార్థనలను వినుచున్నారని నేనెరుగుదును. యేసే క్రీస్తని నాకు తెలుసు. మీరు మరియు మీరు సేవ చేయువారు ఆయనను సేవించి ఆయన ఆజ్ఞలను పాటించుట ద్వారా శుద్ధి చేయబడగలరు మరియు బలపరచబడగలరు. నిజమైన జీవముగల సంఘమును పునస్థాపించుటకు దేవుని ప్రవక్త జోసఫ్ స్మిత్ అని, పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా నాకు తెలిసినట్లుగా మీరు తెలుసుకొనవచ్చును. అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ దేవుని యొక్క జీవించుచున్న ప్రవక్త అని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. ఆయన ప్రభువు చేసిన దానికి గొప్ప మాదిరి; మంచిని చేయుచు సంచరించెను. కృంగిన చేతులను లేవనెత్తుటకు మరియు బలహీనమైన మోకాళ్ళను బలపరచుటకు మన అవకాశములను తీసుకొంటామని నేను ప్రార్థిస్తున్నాను. యేసుక్రీస్తు నామములో, ఆమేన్.

**వివరణలు**

1. "Have I Done Any Good?" *Hymns,* no. 223.
2. "Sweet Is the Work," *Hymns,* no. 147.
3. Marion G. Romney "Welfare Services: The Savior's Program" *Ensign,* Nov.1980, 93 Conference Report, Oct. 1980, 93.
4. J. Reuben Clark Jr., in Conference Report, Oct. 1943, 13.
5. మత్తయి 7:7–8; Luke 11:9–10; 3 నీఫై 14:7–8 చూడుము.
6. సిద్ధాంతము మరియు నిబంధనలు 81:5.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులూ కలిగియున్నవి. యున్ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము 6/10. అనువాద అమోదము 6/10. Translation of *Visiting Teaching Message, May 2011.* Telugu 09765 421